

సూర్య
www.suryaa.com

19 వ వసంతంలోకి ...

శుక్రవారం,12 డిశంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


తూనికలు కొలతల శాఖ అక్రమార్కుల అడ్డాగా మారి...

# తూనికలు కొలతల శాఖలో..

# లంచాల కుబేరులు



దోపిడీ దందా

- ప్రజల సొమ్ముతో ప్రైవేట్ మాఫియా దందా!
- ఒకవైపు వినియోగదారుల మోసాలు... మరోవైపు అధికారుల అక్రమ వసూళ్లు... తూనికలు, కొలతల శాఖలో దాగిన 'డబ్బుల మాఫియా'

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** సామాన్యుడికి, వ్యాపార వర్గానికి మధ్య న్యాయమైన తూకం ఉండేలాచూడాల్సిన లీగల్ మెట్రాలజీ(తూనికలు,కొలతల)శాఖలో కొందరు అధికారులు అవినీతికి అడ్డాగా మారి, నిస్సిగ్గుగా అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు పెరిగిపోతున్నాయి. అధికారుల అండతో ప్రైవేట్ సర్వేయర్లు ఒక వ్యవస్థీకృత 'లంచాల కలెక్షన్ మాఫియా'గా పనిచేస్తూ, వినియోగ దారుల హక్కులను ఖూనీ చేస్తున్నారు.

**ప్రైవేట్ ఏజెంట్ల దందా..'అధికారుల' కలెక్షన్ ఏజెంట్లుగా సామాన్య వ్యక్తులు..** ఈశాఖలోని అవినీతిపరులైన కొందరు ఇన్‌స్పెక్టర్లు, అంతకు పైస్థాయి అధికారులు తమ అక్రమ వసూళ్ల కోసం ప్రైవేట్ వ్యక్తులను (సర్వేయర్లు /సిబ్బంది పేరుతో) రంగంలోకి దించుతున్నారు.

**వీరే క్షేత్రస్థాయిలో అసలైన 'కలెక్షన్ ఏజెంట్లు'...**
జోన్లపంపకంతో 'దొంగలుదొంగలుఊళ్ళు పంచుకున్నట్లుగా', అధికారులు తమ పరిధిలోని పెట్రోల్ బంకులు, ప్యాకేజింగ్ యూనిట్లు, పెద్ద షాపుల సముదాయాలను ఈ ప్రైవేట్ సిబ్బందికి "డబ్బులు వసూలు చేసే జోన్లుగా" పంచుతున్నారు.

**లైసెన్స్‌మామూళ్లు..** తూకాలు, కొలతల పరికరాల ధ్రువీకరణ లోపాలు ఉన్నా చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఈ ప్రైవేట్ సిబ్బంది వ్యాపారుల నుంచి లక్షల్లో ముడుపులు వసూలు చేస్తున్నారు. ప్రతి లావాదేవీలో అధికారులకు స్థిరమైన వాటాఅందుతోంది. అధికారులకు కమీషన్ వసూలు చేసిన మొత్తంలో సింహభాగాన్నిఅధికారులు నేరుగా తీసుకోగా, మిగిలిన కొంత మొత్తాన్ని ఈ ప్రైవేట్ ఏజెంట్లకు 'కమీషన్' రూపంలో ముట్టజెప్పుతున్నారు.

**ఏసీబీ వలలో 'కుబేరులు'.. వ్యవస్థీకృత అవినీతికి నిదర్శనం**
గతంలో జరిగిన ఏసీబీ దాడులు ఈ శాఖలో వ్యవస్థీకృత అవినీతిని స్పష్టం చేశాయి. ఇటీవల పట్టుబడిన కొందరు ఇన్‌స్పెక్టర్లు ఎలక్ట్రానిక్ కాంటాల వ్యాలిడిటీ సర్టిఫికెట్ జారీ చేసేందుకు ఒక్కో యంత్రానికి రూ.400 నుండి రూ.500 చొప్పున డిమాండ్ చేసి వేలాది రూపాయలు లంచం తీసుకున్నారు.

**అక్రమాస్తులు..** ఏసీబీ దాడుల్లో కొందరు అధికారులు తమ నికర జీతం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విలువైన అక్రమాస్తులు అనగా ఇళ్లు, ప్లాట్లు, బంగారం కూడబెట్టుకున్నట్లు బయటపడింది. ప్రజల సొమ్ము దోచుకొని వీరు 'లంచాల కుబేరులు'గా మారిపోవడం స్పష్టమైంది.

**వినియోగదారుల వెతలు.. పర్యవేక్షణ లోపంతో ప్రజల సొమ్ముకు గండి**
అధికారుల నిర్లక్ష్యం మరియు లంచాల మయం కారణంగా నిజాయితీ గల పర్యవేక్షణ కరువై, అంతిమంగా

- తరువాయి 2లో..

# కార్యకర్తలు జోలికి వస్తే సహించేది లేదు

- ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో కూటమి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి హెచ్చరించారు. వైకాపా నాయకులు దాడిలో గాయాలపాలైన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే శిరీష దేవి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ గంగవరం మండలం పిడత మామిడిలో వైకాపా రౌడీ మూకలు బరితెగించారని, దాడికి పాల్పడ్డ వ్యక్తులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.వైకాపా నాయకులు కూటమి కార్యకర్తల జోలికి వస్తే సహించేది

- తరువాయి 2లో..

రూ.1000 కోట్ల విలువైన..

# విద్యా భూములపై అక్రమార్కుల పాగా!

- దాతల ఆశయాలకు తూట్లు
- సీఎంకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు నివేదిక
- అనంద నిలయం భూమి కబ్జాపై తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- కాకినాడ ఐటీ సెజ్ అభివృద్ధి, నగర అభివృద్ధికి ఆర్థిక సహకారం కోరిన వనమాడి కొండబాబు





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :**

కాకినాడ నగరంలో విద్యావికాసం కోసం పిఠాపురం మహారాజా ఉదారంగా దానం చేసిన సుమారు రూ.1000 కోట్ల విలువైన ఆనందనిలయం ఆస్తిఅన్యాక్రాంతం కావడంపై కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాకు గురైన ఈ భూమిని కాపాడేందుకు తక్షణమేచర్యలు చేపట్టాలని కోరుతూ, గురువారంఅమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని కలిసి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను అందజేశారు.

**దాతల ఆశయాలకు విఘాతం**
**ఆనంద నిలయం భూమి కాపాడాలి!**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, పిఠాపురం మహారాజా వంటి దాతలు విద్యాభివృద్ధి కోసం ఎంతో పవిత్రమైన ఉద్దేశంతో కేటాయించిన భూములు కొందరు అక్రమార్కుల చేతిలో కబ్జా కావడం దారుణమన్నారు. దాతల పవిత్ర ఆశయాన్ని పక్కనపెట్టి, వెయ్యి కోట్ల రూపాయల విలువైన ఆనంద నిలయం భూమిని అక్రమార్కులు కబ్జా చేశారని, దీని వెనుక కొందరు అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కబ్జాఅయిన ఆస్తిని తక్షణమే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని కాపాడాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. కాకినాడ ఐటీ సెజ్ పునరుద్ధరణకు ప్రత్యేక చొరవతో నగర అభివృద్ధిలో కీలకమైన మరొక అంశాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. కాకినాడ సర్పవరం నందు ఉన్న ఐటీ సెజ్‌ను పూర్తిగా అభివృద్ధి చేయాలని వనమాడి కొండబాబు కోరారు.

- తరువాయి 2లో..

# సకాలంలో ప్రతీ నెలా రేషన్ పంపిణీ చేయాలి





– రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబర్ కాంతారావు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సకాలంలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతీ నెలా రేషన్ పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబర్ బి.కాంతారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరంలో జిసిసి డిఆర్ డిపో, రంప అంగన్వాడీ కేంద్రాన్ని, రంపచోడవరం పంచాయతీ కార్యాలయం సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, పెద్ద గెద్దాడ అంగన్వాడీ కేంద్రాన్ని ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు పరిశీలించారు. ముందుగా జిసిసి డిఆర్ డిపోను పరిశీలించారు. డి ఆర్ డిపో పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నది, అదేవిధంగా ఎన్ని మెట్రిక్ టన్నుల రేషన్ పంపిణీ చేయుచున్నది, అదేవిధంగా ఎన్ని కేజీల పంచదార పంపిణీ చేయుచున్నది ఆరా తీశారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో మొత్తం 123 రేషన్ షాపులలో అదేవిధంగా ఒక లక్ష 85 వేల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతి నెల ఎన్ని మెట్రిక్ టన్నుల రేషన్ పంపిణీ చేయుచున్నది అదేవిధంగా ఎన్ని కేజీల పంచదార పంపిణీ చేయుచున్నది ఆయన ఆరా తీశారు. అనంతరం రంప, రంపచోడవరం లోని రెండు అంగన్వాడీ కేంద్రాలు, పెద్దగెద్దాడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఒక్కొక్క అంగన్వాడి కేంద్రం పరిధిలో ఎంతమంది బాలబాలికల ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది, ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అంగన్వాడి కేంద్రాలలోని బాల బాలికలకు గుడ్లు, చిక్కిలు, పాలు ప్రతిరోజు అందజేయాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు కాలం చెల్లిన పదార్థాలు ఏమైనా తీసుకొని వస్తే విద్యార్థులకు పెట్టకుండా వెంటనే రిటన్ చేయాలన్నారు. నిత్యావసర సరుకులు, కోడిగుడ్లు వెండర్లు ఎక్కడ నుంచి తెస్తారు ఆయన ఆరా తీశారు. అదేవిధంగా పెదగెద్దాడ మండల పరిషత్ పాఠశాలను పరిశీలించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఏవిధంగా అమలు చేయుచున్నది, అదేవిధంగా ఈ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆయన ఆరా తీశారు. అనంతరం ముసురుమిల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది అదేవిధంగా ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ముందుగా ఆరా తీశారు. ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు వేడివేడి ఆహార పదార్థాలు తయారుచేసి విద్యార్థులకు అందించాలని ఆయన ఆదేశించారు. ఫుడ్ కమిషన్ మెంబర్ వెంట ఏఎస్ఓ విజయ భాస్కర్, ఫుడ్ సేఫ్టీ అధికారిణి గ్రేస్మ శ్రీ, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి.కుసుమ, సిహెచ్ వి. రాఘవ, సూపర్ బజార్ అధికారి సుధాకర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు, వివిధ పాఠశాలలకు రేషన్ అందిచడం లో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ బి. కాంతారావు పేర్కొన్నారు. స్థానిక పిఎంఆర్సి లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 సంవత్సరంలో ప్రతీ పేదవాడు కడుపునిండా అన్నం తినే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయడం జరిగిందన్నారు.

తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ప్రతీనెలా రేషన్ సరఫరా చేయడంలో ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, వివిధ ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం విద్యార్థులకు మెనూ అమలు చేయకపోతే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే విధంగా సన్నబియ్యం పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకునే విధంగా తల్లికి వందనం పథకం అమలు జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో ప్యూరిఫై వాటర్ అందించే విధంగా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో సకాలంలో అటెండెన్స్ వేయనందుకు, జిసిసి డిఆర్ డిపోలో రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ సరిగా పంపిణీ చేయనందుకు మెమోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ విజయ భాస్కర్, ఫుడ్ సేఫ్టీ అధికారిణి గ్రేస్మా శ్రీ, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

## PHC & UPHC సేవల్లో అగ్రస్థానంలో తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

### – జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** జూన్ 2025 నుండి డిసెంబర్ 2025 వరకు నిర్వహించిన IVRSPerception Feedback Analysisలో కావాలి తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా 87.5% సానుకూల స్పందన నమోదు చేసి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ ర్యాంకింగ్ జిల్లా వైద్య ఆరోగ్య వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని, అదే సమయంలో మరింత ఉన్నత ప్రమాణాలతో సేవలు అందించాల్సిన బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. అంతేకాక విశ్లేషణ కాలంలో తూర్పుగోదావరి జిల్లాలోని ఏ ౹ా౦ఎజ కూడ రాష్ట్ర వ్యాప్తంగా పూర్ పర్ఫార్మెన్స్ జాబితాలో లేని విషయం మనందరికీ గర్వ కారణమన్నారు.

–ఉత్తమ ప్రదర్శన చేసిన కేంద్రాలు

IVRS ఫీడ్బ్యాక్‌లో పలువురు ౹ా౦ఎజం మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల ప్రశంసలు పొందాయన్నారు. ౹ా౦ఎజ అన్నదేవరపేట – సెప్టెంబర్, డిసెంబర్ 2025లో వరుసగా ఉత్తమ ప్రదర్శన చూపిందనీ,OPD సేవలను ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు సమయానుసారం అందించడం, ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు, 24×7 విధుల్లో అందుబాటు వంటి అంశాలు విశేషంగా నిలిచాయన్నారు.

PHC మలకపల్లి – డిసెంబర్ 2025లో 91.85% పాజిటివ్ ఫీడ్బ్యాక్ సాధించి, వైద్యుల పరిచర్యపై 100% సంతృప్తి రావడం, ఉచిత ఔషధాల లభ్యత (91.67%), మెడికల్ సిబ్బంది సౌహార్దత (90%) ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు.

–మరింత మెరుగుదలపై దృష్టి

ఉచిత మెడిసిన్ల నిరంతర సరఫరా, IVRS కాల్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, సిబ్బంది సేవా ప్రమాణాలను స్థిరంగా మెరుగుపరచడం వంటి చర్యల ద్వారా శాతం 100 పాజిటివ్ ఫీడ్బ్యాక్ సాధించే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు. ఐవీసీూ సేవల్లో మరింత నిబద్ధత అవసరం అని ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.వో వెంకటేశ్వర వైద్య సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో నాణ్యతను పెంచేందుకు, క్షేత్రస్థాయి వైద్యులు ANMs, MPHA(F/M), స్టాఫ్ నర్సులు, వైద్యులంతా మరింత బాధ్యతతో వ్యవహరించాలని హితవు పలికారు. IVRS ఫీడ్బ్యాక్ ప్రజా అభిప్రాయానికి అద్దం పడుతుందన్నారు. అందువల్ల ప్రతి ౹ా౦ఎజ, ఖూ౦ఎజలో పేషెంట్ హ్యాండ్లింగ్, మెడిసిన్ లభ్యత, పరిశుభ్రత వంటి అంశాల్లో లోపాలు ఉన్నచోట తక్షణం మెరుగుదల చేపట్టాలని ఆదేశించారు.

తూర్పుగోదావరి PHC/UPHC సేవలు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్ విశ్లేషణల్లో కూడా ఇదే స్థాయి ప్రదర్శన కనబరచేలా అన్ని అభ్యంతరాలను నివారించే దిశగా చర్యలు చేపట్టబడుతున్నాయని తెలియజేశారు.

## తూనికలు కొలతల శాఖలో... 'లంచాల కుబేరులు'

మొదటిపేజి తరువాయి

నష్టపోయేది సామాన్య ప్రజలే. పెట్రోల్ బంకులు కొలతల్లో తేడాలు, ఆటోమెటిక్ మీటర్లలో ట్యాంపరింగ్, నిత్యావసరాలు దొరికే మార్కెట్‌లో ప్యాకేజీ వస్తువుల్లో తక్కువ పరిమాణంలో ప్యాకింగ్, ఎం.ఆర్.పి. మోసాలు , ప్యాకేజ్డ్ వస్తువులపై ముద్రించిన **ధరలను మార్చడం;** అలాగే వ్యవసాయ రంగంలో ధాన్యం, ఇతర పంటల కొనుగోలు కేంద్రాలలో తూకాల్లో మోసాలు, రైతులకు తీవ్ర నష్టం.

**ప్రజల డిమాండ్ : ప్రభుత్వ జోక్యం, పారదర్శకత అవసరం!**

ఈ అవినీతికి సిబ్బంది కొరత, పటిష్టమైన నియంత్రణ లేకపోవడం వంటిలోపాలు ప్రధానకారణంగాఉన్నాయి. ఈలోపాలను అడ్డుపెట్టుకునే అవినీతి అధికారులు ప్రైవేట్ వ్యక్తులను రంగంలోకి దించుతున్నారు.

**తక్షణ చర్యలు** : ప్రభుత్వం తక్షణమే ఈ శాఖపై దృష్టి సారించి, అవినీతి అధికారులపై కఠినమైన విచారణ, ఉద్యోగ తొలగింపు వంటి చర్యలు తీసుకోవాలి.

**ప్రైవేట్ సిబ్బంది తొలగింపు :** అధికారికంగా లేని ప్రైవేట్ సిబ్బంది నియామకాన్నితక్షణమేనిలిపివేయాలి,ఇప్పటికేఉన్నవారిని తొలగించాలి.

**సాంకేతికతవినియోగం** :అన్ని తనిఖీలను ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా నమోదు చేయడం, జవాబుదారీతనాన్ని పెంచడం తక్షణావసరం.

## కార్యకర్తలు జోలికి వస్తే సహించేది లేదు

మొదటిపేజి తరువాయి

లేదని, దాడులకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి హెచ్చరించారు. రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రిలో వైకాపా రౌడీ మూకల దాడిలో గాయాల పాలైన తెదేపా గిరిజన కార్యకర్త రెడ్డి వేణుగోపాల్ రెడ్డిని బుధవారం ఆమె పరమర్శించారు. ఏజెన్సీ గంగవరం మండలం పిడత మామిడిగ్రామంలో తెదేపా కార్యకర్త రెడ్డి వేణుగోపాల్ రెడ్డిని అదే గ్రామానికి చెందిన వైకాపా మండలం పార్టీ అధ్యక్షులు యెజ్జు వెంకటేశ్వరరావు, యెజ్జు రామకృష్ణ, తుమ్మల చిట్టిబాబు, బలిజ వీరబాబు తదితరులు దాడి చేసి గాయపర్చారని పేర్కొన్నారు. రంపచోడవరం ప్రాంతీయఆసుపత్రిలోచికిత్స పొందుతున్న క్షతగాత్రుడుని పరామర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ వైకాపా రౌడీ మూకలుబరితెగించి ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతుండన్నారు. ఇలాంటి నీచ సంస్కృతిని ఏజెన్సీలో అమలు చేయటం వెనుక కుట్రలు ఉన్నాయని ఆమె ఆరోపించారు. బాధితునికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి సామజిక మధ్యమాల్లో పరోక్షంగా కూటమి కార్యకర్తల అంతు చూస్తామని బెదిరించడం దారుణమన్నారు.

ఇలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట గంగవరం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ పాము అర్జున్, తెదేపా సీనియర్ నాయకులు రాష్ట్ర రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, రంపచోడవరం మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటి ప్రతినిధి చోటు, కనిగిరి సుబ్బు, సీతపల్లి దేవస్థానం పాలక మండలి సభ్యులు సిద్ధా వెంకన్నదొర తదితరులు ఉన్నారు.

## రూ.1000 కోట్ల విలువైన.. విద్యా భూములపై అక్రమార్కుల పాగా!

మొదటిపేజి తరువాయి

**చరిత్రనుచూస్తే** ఇలా..1998లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువత భవిష్యత్తు కోసం ఈ ఐటీ సెజ్ కు అంకురార్పణ చేసి, భూమి కేటాయించారు.

**భూమివివరాలు:** ఐటీసెజ్‌కోసం మొత్తం 25.73ఎకరాలు కేటాయించగా, అందులో 15.14 ఎకరాలు అభివృద్ధి చేయబడింది.

విజ్ఞప్తి:అందుబాటులో ఉన్న మిగతా భూమిని వెంటనే స్టార్ట్-అప్ కంపెనీలకు కేటాయించి, కాకినాడ ఐటీ సెజ్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధిచేయాలని, దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించారు.

నగర సమగ్రాభివృద్ధికి ఆర్థిక సహకారం:వీటితో పాటు, కాకినాడ నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని, పెండింగ్‌లో ఉన్న స్మార్ట్ సిటీ నిధులను వెంటనే కేటాయించాలని వనమాడి కొండబాబు ముఖ్యమంత్రిని కోరారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.

# ఉత్సాహంగా సాగుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) సహకారంతో జెఎన్‌టియుకె, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సురంపాలెం మరియు రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్ ది.11.12.2025 గురువారం విజయవంతంగా కొనసాగింది.

గురువారం జరిగిన పోటీలలో ఒంగోలులోని ఆంధ్ర కేసరి యూనివర్శిటీపై తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, తమిళనాడులోని తక్షశిలా యూనివర్శిటీపై మంగళగంగోత్రి లోని మంగళూరు యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, విజయవాడలోని డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీపై విజయనగరంలోని జెఎన్‌టియు జివి 3-0 తేడా తో గెలుపొందాయి. హైదరాబాద్‌లోని వాక్సెన్ యూనివర్శిటీపై తిరునెల్వేలిలోని మనోన్మణియం సుందరనార్ యూనివర్శిటీ 3-1 తేడాతోనూ, అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీపై కర్ణాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 3-1 తేడాతోనూ, తిరుపతి లోని స్విమ్స్ యూనివర్శిటీపై కర్ణాటకలోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కర్ణాటక 3-0 తేడాతో గెలుపొందాయి. హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీపై కర్ణాటకలోని రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ 3-0 తేడాతోనూ, కేరళ లోని శ్రీ శంకరాచార్య యూనివర్శిటీ ఆఫ్ సంస్కృతంపై కాకినాడ లోని జెఎన్‌టియుకే 3-1 తేడాతోనూ, గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్శిటీపై తెలంగాణలోని కాకతీయ యూనివర్శిటీ 3-0 తేడాతో గెలుపొందాయి. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీపై బెంగళూరులోని రేవా యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, కేరళలోని కేరళ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌పై విశాఖపట్టణంలోని ఆంధ్ర యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, తంజావూరు లోని పీఆర్ఐఎస్ టి యూనివర్శిటీ పై తెలంగాణ లోని జెఎన్‌టియు హైదరాబాద్ 3-0 తేడాతో గెలుపొందాయి. కర్ణాటకలోని అజీమ్ ప్రేమ్జీ యూనివర్శిటీపై సేలంలోని వినాయక మిషన్స్ 3-0 తేడాతోనూ, తమిళనాడులోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ తమిళనాడుపై తమిళనాడులోని జేప్పియార్ యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, కర్ణాటకలోని ఎంజీఆర్‌డి పంచాయతీరాజ్ యూనివర్శిటీపై తమిళనాడులోని అన్నామలై యూనివర్శిటీ 3-0 తేడాతో గెలుపొందాయి. కర్ణాటకలోని కేఎల్‌ఈ యూనివర్శిటీపై గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, కేరళలోని కేరళ వెటర్నరీ & యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీపై అనంతపురంలోని జెఎన్‌టియుఏ 3-0 తేడాతోనూ, తమిళనాడులోని విఐటి, వెలూర్ పై తమిళనాడులోని తిరువల్లువర్ యూనివర్శిటీ 3-1 తేడాతో గెలుపొందాయి. తమిళనాడులోని పెరియార్ మియమ్మై యూనివర్శిటీపై కర్ణాటకలోని ఎన్ఐటిటిఇ 3-0 తేడాతోనూ, తమిళనాడులోని సెయింట్ పీటర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ & రీసెర్చ్‌పై తిరుచిరాపల్లిలోని భారతిదాసన్ యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, తమిళనాడులోని మదురై కామరాజ్ యూనివర్శిటీపై కేరళలోని కన్నూరు యూనివర్శిటీ 3-0 తేడాతోనూ, తమిళనాడులోని కళాసలింగం యూనివర్శిటీపై తమిళ నాడులోని తమిళ యూనివర్శిటీ 3-0 తేడాతో గెలుపొందినట్లు టోర్నమెంట్ కన్వీనర్ డా.జి.శ్యామ్‌కుమార్ మరియు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.జి.పి.రాజు తెలిపారు.

# జగన్మోహిని కేశవ స్వామివారి సన్నిధిలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్సవాలలో రెండవరోజు ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, చరిత్ర పుస్తకం, శేష వస్త్రంతో సత్కరించారు.



# కాకినాడలో ప్రభా ఇ జోసఫ్ పార్కుకు భద్రత, పరిశుభ్రత చర్యలు

– అదనపు కమిషనర్ సుధాకర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు విశ్రాంతి, ఆహ్లాదాన్ని అందించే పార్కులను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ తెలిపారు. గురువారం ఉదయం జగన్నాథపురంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు నివాసం ఎదురుగా ఉన్న ప్రభా ఇ జోసఫ్ పార్కును ఆయన సందర్శించారు. పార్కుకు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఆకతాయిలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వాకర్లు అదనపు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన అదనపు కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ,"పార్కులను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము.

వాకర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాత్రి సమయంలో పోలీసు గస్తీ ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటా"మన్నారు. పార్కులో లైటింగ్, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరిచే దిశగా మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. అదనపు కమిషనర్ వెంట శానిటేషన్ ఇన్స్పెక్టర్ ధర్మాజీ తదితరులు ఉన్నారు.

# ప్రస్తుత వరి సాగు దిగుబడులు ఆశాజనకం



**శంఖవరం, మేజర్ న్యూస్ :** శంఖవరం మండలంలో ప్రస్తుత వరి సాగు దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి పడాల గాంధీ తెలిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వాద్రేవు వెంకటాపురంలో రైత్వారీ వ్యవసాయ క్షేత్రాల్లో గాంధీ పర్యవేక్షణలో వ్యవసాయ శాఖ సహాయకులు గురువారం పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. వరి మినికిట్ ఆర్.జి.ఎల్. 7038 రకం వరి సాగు చేసిన పొలంలో ప్లాట్‌కు 15.255 కిలోల దిగుబడి గమనించి, దీని ప్రకారం ఎకరాకు సుమారుగా 30 నుంచి 33 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు గణించారు. ఫలితంగా ప్రస్తుత వరి సాగు దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి గాంధీ ప్రకటించారు. అనంతరం వరి కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రబీలో సాగు చేసే వరి, అపరాల రకాలు, ధాన్యం కొనుగోలు, మద్దతు ధరలు వంటి అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ. శ్రీనివాస్, వ్యవసాయ, ఉద్యానశాఖ సహాయకులు క్రాంతి, శ్యాం సుందర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లోలాక్షి, రమణ పాల్గొన్నారు.

# బి.స్వాతికి జెఎన్టీయుకె 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు బి.స్వాతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందింది. బి.స్వాతికి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది. బి.స్వాతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'కంబషన్, పెర్ఫార్మెన్స్, ఎమిషన్ అండ్ రిగ్రెషన్ అనాలిసిస్ ఆఫ్ గాషిపియం ఆర్బోరియం బయోడీజిల్'ను కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.బి.బాలకృష్ణ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## జెసి అపూర్వ భారత్‌ని కలిసిన ఏపీజీఈఏ కార్యవర్గ సభ్యులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అపూర్వ భరత్ ను కాకినాడ కలెక్టరేట్‌లో ఏపీజీఈఏ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ మల్లాది జగన్నాథం, సెక్రెటరీ రాంబాబు, అసోసైట్ ప్రెసిడెంట్ మెడికల్ & హెల్త్ రాత్నంరాజు, ఖజానా శాఖ స్వామి, కమర్షియల్ టాక్స్ వైస్ ప్రెసిడెంట్స్ డా.వెంకటేశ్వర్లు, డ్వామ ఏపీడీ భాను ప్రకాష్, ఐసీడీఎస్ సూర్య ప్రభ, జాయింట్ సెక్రెటరీలు మెడికల్ & హెల్త్ చీకట్ల శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయం డిప్యూటీ తహసీల్దార్ రవితేజ, తాలూకా యూనిట్ సభ్యులు జిల్లా పరిషత్ నుంచి పట్టాభి, నరేశ్, నాగలక్ష్మి హాజరయ్యారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# రామచంద్రపురం నియోజవర్గ రోడ్లకు మహర్దశ

**– రోడ్ల నిర్మాణానికి రూ.22.22 కోట్లు మంజూరు**
**– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో రామచంద్రపురం నియోజక వర్గంలోని పలు రోడ్లకు మోక్షం కలగనుంది. రామచంద్రపురం నియోజవర్గంలోని రామచంద్రపురం, కాజులూరు, కె.గంగవరం మండలాల్లోని 13 రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా రూ. 22.22 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం పరితపిస్తున్న మంత్రి సుభాష్ ఈ నిధులు మంజూరులో కృషిచేసి సఫలీకృతులయ్యారు. గడచిన 18 నెలల కూటమి ప్రభుత్వ హయాంలో సుమారు 150 కోట్లతో నియోజవర్గాన్ని అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే.

ప్రస్తుతం మంజూరైన నిధులతో కాజులూరు మండలంలో రూ.15.97 కోట్లతో తొమ్మిది రోడ్లు, కె.గంగవరం మండలంలో రూ.4.76 కోట్లతో మూడు రోడ్లు, రామచంద్రపురంలో ఒక రోడ్డు రూ.1.49 కోట్లు వెరసి మొత్తం రూ.22.22 కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మించనున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గుంతల మయంగా, అధ్వానంగా తయారైన రోడ్లను కూటమి ప్రభుత్వం దశదశలుగా బాగు చేస్తున్న సంగతి ప్రజలకు తెలిసిందే. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఈ నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో నియోజవర్గంలో రోడ్లు దాదాపు కొత్త రూపు సంతరించుకుంటాయని భావిస్తున్నారు. రామచంద్రపురం నియోజవర్గానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.150 కోట్లు నిధులతో అభివృద్ధి చేయడం మంత్రి సుభాష్ కృషి, పట్టుదలేనని పలువురు విశ్లేషకులు చెబుతుండడం గమనార్హం.

**మంజూరైన రోడ్లు ఇవే..** కాజులూరు మండలంలో ఆంద్రంగి నుంచి దుగ్గుదూరు 6.262 కిలోమీటర్ల రోడ్డు రూ.4.90 కోట్లు; ఆర్యవటం నుంచి వయా జగన్నాధగిరి, మామిడాడ, తర్లంపూడి 6.262 కిలోమీటర్ల రోడ్డు రూ.2.61 కోట్లు; తుమ్మలపల్లి లంక నుంచి ముతుకుమిల్లి వయా ఆర్యవటం బంధనపూడి 4.931 కి.మీ. రోడ్డు రూ.2.51 కోట్లు; గొల్లపిరావు నుంచి పల్లిపాలెం వరకు వయా నామవానిపాలెం 3.232 కి.మీ. రోడ్డు రూ.1.78 కోట్లు, కోలంక టు చలివేంద్రపాడు 2.717 కి.మీ. రోడ్డు రూ.1.14 కోట్లు; కోలంక నుంచి పెదలంక 2.415 కి.మీ. రోడ్డు 0.49 లక్షలు; అలాగే పల్లిపాలెం నుంచి ఎర్రగుంట పేట 1.228 కి.మీ. రోడ్డు 0.68 లక్షలు; వై.డి.రోడ్ నుంచి పొలమూరు పాడు 0.847 కి.మీ. రోడ్డు రూ.0.47 లక్షలుతో మొత్తం రూ.15.97 కోట్లతో రోడ్లు నిర్మించనున్నారు. అలాగే రామచంద్రపురం మండలంలో కేవీఎఫ్ (కాకినాడ నర్సాపురం ఫెర్రి రోడ్డు) నుంచి వెంకటాయపాలెం టు గణపతి నగరం 2.622 కి.మీ. రూ.1.49 కోట్లు.

కె.గంగవరం మండలంలో కేవీఎఫ్ రోడ్ నుంచి సుందరపల్లి వయా కొత్తపేట 3.289 కి.మీ. రోడ్డు రూ.1.92 కోట్లు; పేకేరు నుంచి పొలమూరుపాడు టు దుగ్గుదూరు 2.686 కి.మీ. రోడ్డు రూ.1.48 కోట్లు; ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కొత్తకొంపలు వయా కుడుపూరు సావరం 2.475 కి.మీ. రోడ్డు రూ.1.36 కోట్లు వెరసి మొత్తం రూ.22.22 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ప్రజల మౌలిక సదుపాయాలైన రోడ్ల నిర్మాణం, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు వెచ్చిస్తుందని మంత్రి శుభాష్ సందర్భంగా పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదు- సిఇఓ లక్ష్మణరావు

**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అలాగే పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదని జిల్లా పరిషత్ సిఇఓ వి.వి.వి. లక్ష్మణరావు సూచిం చారు. గురువారం మండలంలోని వడ్లమూరు గ్రామంలో శానిటేషన్ పనులను సిఇఓ లక్ష్మణరావు డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన పర్యటిస్తూ డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణ నిర్వహించి, ఎస్‌డబ్ల్యూపి కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త, చెదారం వీధులలో వేయకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌డబ్ల్యూపి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయతీలో హౌస్ టాక్స్ వసూళ్ళు, ఐవిఆర్‌ఎస్ కాల్స్,



సర్వేలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ కళావతి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# మోటార్ సైకిల్ దొంగకు 16 సంవత్సరాల జైలు శిక్ష

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం సర్కిల్ పరిధిలో పిఠాపురం పట్టణం, గొల్లప్రోలు, ఉప్పాడ కొత్తపల్లి మరియు పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడి, మొత్తం 48 కేసులలో ముద్దాయి అయిన సొంటిని గంగాధర్ కు15 కేసులలో 16 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ... జడ్జి అపర్ణ తీర్పునిచ్చారు. ఈ మేరకు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రిక విడుదల చేశారు. గొల్లప్రోలు మరియు పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ కేసులకు సంబంధించి మొత్తం 15 కేసులలో పిఠాపురం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు విచారణ అనంతరం ముద్దాయికి ఒక్కొక్క కేసుకి 13 నెలల జైలు శిక్ష మరియు రూ.2000 రూపాయల జరిమానా చొప్పున, మొత్తం 15 కేసులకు గాను 16 సంవత్సరాల జైలు శిక్ష, మొత్తం 30 వేల రూపాయలు జరిమానా



విధించారని, మిగిలిన ముద్దాయిలు అనగా దొంగ సొత్తును కొనుగోలు చేసిన ముద్దాయిలు గణేశుల ఆనందకుమార్, కార్తిక సత్తిబాబు మరియు కురుమల వీరబాబు అని వారికి ఒక్కొక్క కేసుకు రూ. 2,000/- జరిమానా చొప్పున, మొత్తం ఒక్కొక్కరికి 30,000/- రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు పిఠాపురం అడిషనల్ జడ్జ్ తీర్పునిచ్చార న్నారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ ఏపిపి జగదీశ్ తమ వాధనలను వినిపించారు. ముద్దయిలును పట్టుకోవడం, ప్రాపర్టీ రికవరీతో పాటు, వెనువెంటనే విజయవంతమైన ట్రయల్ పూర్తిచేయడానికి కృషి చేసిన గొల్లప్రోలు ఎస్.ఐ ఎన్. రామకృష్ణ, పిఠాపురం రూరల్ ఎస్.ఐ ఎస్ కే. జాన్ బాషా, కోర్టు కానిస్టేబుళ్లు బి.శ్యామలరావు, వై. లచ్చబాబు లను జిల్లా ఎస్.పి బింధు మాధవ్ ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు.

# 13న మండలంలో ఎమ్మెల్యే పర్యటన



అడ్డతీగల, మేజర్ న్యూస్ : రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి ఈనెల 13వ తేదీ శనివారం అడ్డతీగల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఉదయం మండలంలోని దుచ్చర్తి గ్రామంలో మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులు దాకోడు గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు అనంతరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం బంధమావళి గ్రామంలో మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభిస్తారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కోటమి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని సూచించారు.

# రూపుదిద్దుకుంటున్న రహదారులు


**– ఎమ్మెల్యే బండారు చొరవతో రూ.14.93 కోట్లు మంజూరు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పలు రహదారులు రూపుదిద్దుకొనున్నాయి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొరవతో నూతన రహదారుల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు జీవో విడుదల అయ్యింది.నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన సందర్భంలో ఎమ్మెల్యే బండారు ఆయనకు నివేదించారు. నిధులు మంజూరు చేస్తానని ఆ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు ఇచ్చిన హామీ మేరకు నేడు నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. మొత్తం 9 రహదారుల నిర్మాణానికి రూ.14.93 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడి మెటిరియల్ పంపిణి

**– పాల్గొన్న కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారుచేయబడిన స్టడి మెటిరియల్‌ను గురువారం మున్సిపల్ జె.ఎన్.ఎం.హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు టి.రమేష్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు స్టడి మెటిరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఈ స్టడి మెటిరియల్‌ను సద్వినియోగం చేసుకుని ఉత్తీర్ణత సాధించాలని అలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషి చేయా లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి జి.వెంకట్రావు, ఉపాధ్యాయులు కె.వి.వి.ఎన్.ఎస్.ప్రసాద్, ఎం.శివ ప్రసాద్, విజయ, షర్మిల, సంధ్య, సుజాత, శాంతకుమారి, కె.ప్రసాద్, నానాజి, పృధ్వి,ఇ చిన్నారావు, దీపాంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశంలో ఫర్నిచర్ తయారీ రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలి

**– లోక్ సభలో కేంద్రాన్ని కోరిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేశంలో ఫర్నిచర్ తయారీ, ఎగుమతులను ప్రపంచ మార్కెట్ కు దీటుగా బలోపేతం చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా గురువారం లోక్ సభలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ అంశాన్ని లేవనెత్తారు. గ్లోబల్ మార్కెట్లో నేడు ఫర్నిచర్ తయారీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఫర్నిచర్ తయారీ, ఎగుమతులు ప్రపంచవ్యాప్తంగా 800 బిలియన్ అమెరికన్ డాలర్లు దాటే అవకాశం ఉందన్నారు, మనదేశంలో ఫర్నిచర్ తయారీకి నిపుణులైన కార్మికులు, వనరులతో పాటు దేశ, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఉన్నప్పటికీ నేడు ప్రపంచ ఫర్నిచర్ ఎగుమతుల్లో మన వాటా కేవలం 1 శాతం మాత్రమేనన్నారు, ఈ రంగంలో మలేషియా, వియత్నాం వంటి చిన్న ఆర్థిక వ్యవస్థల కంటే మన దేశం వెనుకబడడం విచారకరమన్నారు. మనదేశంలో సుమారు 85 శాతం ఫర్నిచర్ ను అనధికార కార్పెంటర్లు తయారు చేస్తుండడంతో నాణ్యత కొరవడి ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, దీంతోపాటు ఇంజనీర్ వుడ్, ఇతర పరికరాలపై విధిస్తున్న అధిక సుంకాల వల్ల ఖర్చులు అమాంతం పెరుగుతున్నాయన్నారు.

దీంతో పాటు దేశంలో లాజిస్టిక్‌లు, పోర్ట్‌లకు దూరంగా ఉండడంతో ఎగుమతిదారులు కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీన్ని అధిగమించేందుకు అపార అవకాశాలున్న పోర్ట్ ఆధారిత కాకినాడ వంటి ప్రదేశాల్లో ఇంటిగ్రేటెడ్ క్లస్టర్స్ ఏర్పాటుతో ఖర్చులు గణనీయంగా తగ్గి ఎగుమతులు మరింత పెరుగుతాయన్నారు. దీంతోపాటు కేంద్రం కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించి దేశంలో పోర్ట్ అనుసంధానిత లాజిస్టిక్స్‌తో మెగా ఫర్నిచర్ పార్క్‌లు స్థాపన, సుంకాలు తగ్గింపు, నీతి అయోగ్ సిఫార్సులు మేరకు ఫర్నిచర్ తయారీకి ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) స్కీం ప్రారంభించడంతో పాటు దేశీయ ఫర్నిచర్‌కు బ్రాండింగ్ కల్పించడం, అంతర్జాతీయ ప్రమాణాలతో ఫర్నిచర్ తయారీకి డిజైన్ మరియు స్కిల్ ఇనిస్టిట్యూట్‌లు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తే ఫర్నిచర్ తయారీ, ఎగుమతుల్లో మనదేశం అగ్రగామిగా నిలుస్తుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముగిసిన జగన్మోహిని కేశవ స్వామి పవిత్రోత్సవాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామివారి పవిత్రోత్సవాలు ఘనంగా ముగిసాయి.

ఈ సందర్భంగా పండితులు శ్రీనివాసుల వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచశమోద్ధారణ, శాంతిహోమములు పూర్ణాహుతి, పవిత్రములు సమర్పణ, శాంతి కళ్యాణం, మహాదాశీర్వచనం, ఘనంగా నిర్వహించారు. స్వామివారి అమ్మవార్లకు ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణ మూర్తి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పవిత్రోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.

# ఉప్పెనలా కాపు గర్జన.. రాజ్యాధికారమే లక్ష్యం!

**– రాష్ట్ర కాపు జేపీసీ చారిత్రక తీర్మానం: 'ఐక్యతే బలం', కార్పొరేషన్ నిధులకై పోరాటం ఉధృతం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం మొదలవుతుందనడానికి నిదర్శనంగా, రాష్ట్రంలోని కాపు, తెలగ, వంటరి, బలిజ, తూర్పు, మున్నూరు కాపు సమాజాల ఐక్యవేదిక (జేపీసీ) కాకినాడలో చారిత్రక సమావేశం నిర్వహించింది. రాజ్యాధికారం సాధనే అంతిమ లక్ష్యంగా, అన్ని వర్గాలను కలుపుకొని పోయేందుకు ఈ ఆత్మీయ సమావేశం బలమైన సంకల్పాన్ని ప్రకటించింది.

కూటమి విజయం – కాపుల అండ...ఐక్యతకు పిలుపు

జేపీసీ అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు అధ్యక్షతన కాపు సంఘ భవనంలో గురువారం జరిగిన ఈ సమావేశం వేలాది మంది కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న కాపు సామాజిక వర్గం, అధికార కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందని ఆయన స్పష్టం చేశారు. "కాపులు ఒక తాటిపైకి వస్తే, ఒకే మాటగా నిలిస్తే, భవిష్యత్తు మనదే! ఈ రాష్ట్ర పాలనలో కాపుల ప్రాధాన్యత అనివార్యం" అంటూ దాసు శక్తిమంతమైన పిలుపునిచ్చారు.

**దళిత, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలతో 'కలిసి వచ్చే' రాజ్యాధికారం!** సమావేశంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, కేవలం కాపుల ఐక్యతకే పరిమితం కాకుండా, దళిత, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీ నేతలు సైతం కాపులతో కలిసి పయనించడానికి ఆసక్తి చూపుతున్నారని నేతలు ప్రకటించారు. ఇది కేవలం ఒక కులానికి సంబంధించిన పోరాటం కాదని, రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలన్నీ కలిసి రాజ్యాధికారం వైపు వేసే శక్తిమంతమైన అడుగుగా ఈ తీర్మానం నిలిచింది.

**కాపుల కష్టాల గళం:** కాపు కార్పొరేషన్ నిధులు, ఈబీసీ కోటా కొనసాగింపుపై కాపు సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను జేపీసీ నేతలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

**నిరుపేదలు 70% :** వక్తలు మాట్లాడుతూ, కాపులలో దాదాపు 70 శాతం మంది నిరుపేదలుగా ఉన్నారని, వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాల్సిన తక్షణ బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు.

నిధుల విడుదల డిమాండ్ : ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, గత రెండు బడ్జెట్లలో కాపు కార్పొరేషన్ కోసం కేటాయించిన రూ. 2000 కోట్లను తక్షణమే విడుదల చేయాలని జేపీసీ ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది.

ఈబీసీ కోటా : కాపులను బీసీలలో చేర్చేంతవరకు, ప్రస్తుత ఈబీసీ కోటాను నిరాటంకంగా కొనసాగించాలని గట్టిగా సూచించారు.

**ప్రాంతీయ సమస్యలు – పోరాట రూపాలు**

ప్రకాశం జిల్లా నేత కాకుపాటి వెంకటేష్ మరియు అనంతపురం జిల్లా నేత రాయల బాబులు రాయలసీమ ప్రాంతంలో కాపుల మనుగడ కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర నాయకత్వంపై ఉందని గుర్తుచేశారు.రాష్ట్ర జేపీసీ నేత ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ, కాపుల పోరాటం శాంతియుతంగాఉ న్నంత మాత్రాన దాన్ని తక్కువగా అంచనా వేయొద్దని, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.**సద్భావన యాత్ర :** ప్రతినెల 15న జిల్లా సమావేశం బసవా ప్రభాకర్, చందు జనార్దన్ వంటి ప్రముఖులు కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల 15వ తేదీన ఒక జిల్లాలో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ పరంపర కాపు సమాజ ఐక్యతను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కీలక సమావేశంలో నూకల మాధవరావు, కర్రి వెంకటరమణ, కాట్నం వెంకటరత్నాలు, బొసెట్టి ప్రసాద్ వంటి ప్రముఖులతో పాటు, ఆరేటి ప్రకాష్, ఎర్ర వేణుగోపాల రాయుడు, మల్లాడి విష్ణు, వంగ సత్యనారాయణ, జంక్షన్ బాబ్జి, కోన ఉమేష్ సహా అనేకమంది రాష్ట్ర జేపీసీ నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశం కేవలం ఒక డిమాండ్ల సభగా కాకుండా, రాష్ట్ర రాజకీయాలపై చెరగని ముద్ర వేసే విధంగా, 'రాజ్యాధికార దశగా' తొలి అడుగుగా నిలిచింది. కాకినాడ వేదికగా మొదలైన ఈ ఉప్పెనలాంటి కాపు గర్జన రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో వేచి చూడాలి.

# పెద్దిపాలెం గ్రామంలో మురళిరాజు పర్యటన

**– అగ్ని ప్రమాదం బాధిత కుటుంబాలను పరామర్శించిన మురళిరాజు**

**– ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్న మురళిరాజు**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలం పెద్ది పాలెం గ్రామంలో పలు కుటుంబాలు అగ్ని ప్రమాదంలో కాలిపో వడం జరిగిం ది. అగ్ని బాధిత కుటుంబాలను ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు & నరసాపురం పార్లమెంటు పరిశీలకులు & ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పరామర్శించి ఓదార్చి, అగ్ని బాధితులు రాళ్ల ఆనందరావు, రాళ్ల అప్పారావు, రాళ్ల రాజు ఒక్కొక్క కుటుంబానికి 10,000 రూపాయలు, పిల్లి సూరిబాబు కుటుంబానికి 5,000 రూపాయలు, నాలుగు కుటుంబాలకి 35,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మురళిరాజు ఆ నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చిన అండగా ఎం.ఎం.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ మేక చంటిబాబు, విత్తనాల నాగేశ్వరరావు, దేవ లక్ష్మణ్, తుట్ట జమీందారు, దేవ రాము, కొల్లుబోయిన ఏసుబాబు, ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి, వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 25న డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మాదిగల ఆత్మీయ కలయిక

**– ముఖ్య అతిథిగా రానున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ న్యూస్ ప్రతినిధి చిర్రా నాగరాజు, ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే మాదిగల ఆత్మీయ కలయిక సమయం లేనందున 2026 జనవరి 25న పార్టీలకు అతీతంగా భారీ స్థాయిలో నిర్వహించబోతున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి, ఎంఈఎఫ్ మరియు అనుబంధ సంఘాల నాయకులు తెలియజేశారు.దీనిపై ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ మాదిగ మాట్లాడుతూ జనవరి 25 న నిర్వహించే మాదిగల ఆత్మీయ కలయికకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని దీనికి వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న మాదిగ జాతి ప్రజాప్రతినిధులు అందరిని కలిసి ఆహ్వానించబోతు న్నామని తెలియజేశారు. ఈ యొక్క సమావేశానికి భారీ స్థాయిలో మాదిగ ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చానిచ్చారు. ఈ సమావేశంలో ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ కాపా నాగరాజు, ఎం.ఎస్.పి ఆత్రేయపురం మండల సీనియర్ నాయకులు ముప్పిడి రాజు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొడమంచిలి చిరంజీవి, రాచర్ల అరుణ్, ఆత్రేయపురం మండల ఎం.ఆర్.పి.ఎస్. అధ్యక్షుడు లాకరపు చంద్ర శేఖర్, పోసిపోయిన రాజు, ఆత్రేయపురం మండల యువసేన అధ్యక్షుడు లంకా ప్రేమ్ కుమార్, యార్లగడ్డ సంజీవ్ కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర హెచ్.ఆర్.డి సభ్యులు నేదునూరి వీర్రాజు, రావులపాలెం మండల ఎస్.సి. సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ మమ్ము, జనసేన పార్టీ నాయకులు యార్లగడ్డ కిషోర్, చిర్రా నాగరాజు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపిడిఓగా కె.రమేష్ బాబు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోరుకొండ మండలం కోరుకొండ గ్రామ పంచాయతీ గ్రేడ్ –1 కార్యదర్శిగా పనిచేసి పదోన్నతిపై ఆత్రేయపురం మండల (గ్రామ వార్డు సచివాలయమునకు ప్రత్యేక) డిప్యూటీ ఎం.పి.డి.ఓగా గురువారం వచ్చి బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ను కలిశారు. అనంతరం మండలంలోని పంచాయతీ కార్యదర్శు లందరూ డిప్యూటీ ఎం.పి.డి.ఓ కె.రమేష్ బాబుని మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి వైఫల్యాలను ఎండగట్టాలి

**– మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి**



**చింతూరు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలంటూ అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా మోసంచేసిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గురువారం చింతూరులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన నిరుద్యోగభృతి, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1,500 హామీని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో రంపచోడవరం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ముంపు మండలాల్లో పరదలు సంభవిస్తే ప్రభుత్వ పరంగా అన్నివిధాలా అదుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే వరదల సమయంలో బాధితులను పట్టించుకోలేదని, ప్రభుత్వం నుండి సరైన సాయం అందేలా చూడలేదని ఆమె విమర్శించారు. 2022 వరదలను దృష్టిలో వుంచుకుని అప్పటి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చింతూరుతో సహా 32 గ్రామాలను ప్రాధాన్యతా క్రమంలో చేర్చి పరిహారం అందేలా చర్యలు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు. అప్పటి తమ ప్రభుత్వం కృషి ఫలితంగా ప్రస్తుతం నిర్వాసితుల ఖాతాల్లో సొమ్ములు జమవుతుంటే అదేదో తామే చేసినట్లుగా కూటమి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆమె ఎద్దేవా చేసారు. ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని ఓటమి చెందినా ప్రజల వెన్నంటే వుంటానని ధనలక్ష్మి అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం కోతలు విధిస్తూ పథకాలు అమలుచేస్తున్న విషయం ప్రజలు గ్రహిస్తున్నారని ఆమె తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేయాలి అని, గ్రామస్థాయిలో కూడా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ధనలక్ష్మి పిలుపునిచ్చారు. దీనికోసం గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటుచేసి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పాటు పడాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యల తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, కార్యకర్తలు ఎవ్వరూ భయపడవద్దని, పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా వుంటుందని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం ఆమల, వైస్ ఎంపీపీలు యడమ ఆర్జున్, మేడేపల్లి సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జిక్రియా, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, నాయకులు కోట్ల కృష్ణ, పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవులను బాధ్యతగా భావించాలి

**– విశ్వేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే గోరంట్ల...**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపునిస్తూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న పదవులను బాధ్యతగా భావించి నమ్మకాన్ని నిలబెట్టాలని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కోటిపల్లి బస్టాండ్ సమీపంలో గోదావరి గట్టు రోడ్డులో వేంచేసియున్న శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం (జోడు గుళ్ళు) పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నూతన పాలకమండలిని గోరంట్ల బుచ్చయ్యచౌదరితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్ అభినందించారు. దేవాలయాలకు పాలకమండలి సభ్యులుగా నియమితులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా నమ్మకంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు,పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఎంత కృషి చేస్తున్నారో, అదేవిధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాబోయే పుష్కరాల్లో భక్తులకు విరివిగా సేవలందించాలని సూచించారు. అనంతరం చైర్మన్ ఎస్.ఆర్ డోర్స్ అధినేత బొలిశెట్టి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు సింగవరపు



సత్యనారాయణ, ఆలేటి ధనలక్ష్మి, బోయి రాము, మెరపల మోహిని, ఐసెట్టి వీర వెంకటరమణ, కొర్రపాటి లక్ష్మి, సంఘంరెడ్డి సుబ్బాయమ్మ, ఇనపకుర్తి ఈశ్వరరావులను పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పోరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ దాలిపర్తి వేమన, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, శీలం గోవిందు, నిమ్మలపూడి గోవింద్, బోరా దుర్గారావు, కొప్పిశెట్టి చిన్ని, వాసిరెడ్డి బాబి, పల్లి సాయి, కక్కల రమేష్, చిట్టిబోయిన శ్రీనివాస్, నిచ్చెనకోళ్ళ సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, బిజెపి నాయకులు బూరా రామచంద్రరావు, కందికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేస్తున్నాయి...

**– మాదిగల ఆత్మీయ కలయికలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాజకీయ పరంగా అవకాశాలు కల్పించకుండా రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేస్తున్నాయని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కొంకాపల్లి శ్రీ సత్యేమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మాదిగల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యుడు బొమ్మి ఇజ్రాయిల్ హాజరై మాట్లాడారు. రాజకీయంగా వివిధ రాజకీయ పార్టీలు ఈ జిల్లాలో మాదిగలను చిన్నచూపు చూస్తున్నాయని, ఇది దుర్మార్గమని అన్నారు. 70 సంవత్సరాల చరిత్రలో మాదిగలను చిన్నచూపు చూస్తున్నాయని ఇది తగదని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డిలిమిటేషన్ అవుతుంటే రెండు అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాలు పెరుగుతున్నాయని అన్నారు. పెరిగిన స్థలాలతో పాటు ఒక పార్లమెంట్ స్థానాన్ని రాజకీయ పార్టీలు మాదికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాకు రావలసిన రాజ్యాంగబద్ధమైన వాటాను అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు వడ్డించాలని అన్నారు. ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి కోనసీమ జిల్లాకు ఎమ్మెల్సీ ఇచ్చి తమ ప్రాధాన్యతను పెంచుకున్నారని కొనియాడారు. ఇతర పార్టీలు మాదిగల పట్ల తమ వైఖరి ఏమిటో తేల్చాలని అన్నారు. ఈ మాదిగల ఆత్మీయ కలయిక ప్రతి



సంవత్సరం జాతి సమైక్యత కోసం నిర్వహించబడుతుందని ఎమ్మెల్సీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడికి శ్రీరాములు,యార్లగడ్డ రవీంద్ర,చెయ్యేటి శ్రీనుబాబు, బడుగు శ్రీను, నేదునూరి నథానిల్, పలివెల సుధాకర్, బడుగుసాయి, కముజు శ్రీను, చేట్ల సత్యనారాయణ, మంద గాంధీ, ముసుడి నరసింహస్వామి, ఉల్లంపర్తి రమేష్, తవిటికి వీరాభిమానుడు, మంద రాజేష్, ఉందుర్తి ప్రసాద్, మల్లవరపు శ్రీను, బుంగ ఆనందశేఖర్, పెదపూడి ఏడుకొండలు, ఆకుమర్తి సత్యనారాయణ, ఉందుర్తి చంద్రరావు, సవరపు వెంకట్, ఉల్లంపర్తి ప్రేమ్ కుమార్, సిద్ధిన పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ స్కేటింగ్‌లో కాకినాడ బాలికకు జాతీయస్థాయిలో మూడు బంగారు పథకాలు

**– అభినందించిన జిల్లా కలెక్టర్ శన్మోహన్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ బాలిక రోలర్ స్కేటింగ్‌లో జాతీయస్థాయిలో మూడు బంగారు పథకాలు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచింది. స్థానిక ఆశ్రమ స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న ఆకుల కావ్యశ్రీ విశాఖపట్నంలో జరుగుతున్న రోలర్ స్కేటింగ్ జాతీయ స్థాయి పోటీల్లో పలు విభాగాల్లో మూడు బంగారు పతకాలు సాధించింది. ఈ సందర్భంగా గురువారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్ శన్మోహన్ కావ్యశ్రీని అభినందించి నగదు బహుమతిని అందజేశారు. భవిష్యత్తులో కావ్యశ్రీ దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మరిన్ని పథకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలిక తండ్రి సత్తిబాబు మోటార్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ కుమార్తెను ప్రోత్సహిస్తున్నాడు. దేశవ్యాప్తంగా 29రాష్ట్రాల నుంచి పోటీదారులు పాల్గొనగా ఈమె విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.పృథ్వీరాజ్, ఆర్.ఎస్.ఎఫ్.ఐ.అధ్యక్ష కార్యదర్శులు రాజగోపాల్, దొరస్వామి ఆశ్రమ స్కూల్ ప్రిన్సిపాల్ అగస్టిన్, కోచ్ ఈశ్వర్ కుమార్ తదితరులు కావ్యశ్రీని అభినందించారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన

**– పాల్గొన్న వైద్యులు**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైద్యులు డా. పి.రాజ్‌కుమార్, డా. వి.శ్రీవిద్యలు స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు తెలుపుతూ వ్యాధి లక్ష్మణాలు ఆకస్మాత్తుగా వచ్చే జ్వరం, చలి, తీవ్రమైన తలనెప్పి, కండరాలు నెప్పులు, వాంతులు వంటి లక్షణాలు కనబడతాయని వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలని వైద్యులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి హెడ్ సిస్టర్స్ రమాదేవి, శారద, పద్మజ్యోతి, వీరలక్ష్మి, సిబ్బంది రాజా, ఐసిటిసి సిబ్బంది శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీల ఆధ్వర్యంలో సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దాపురం, మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలోని గురువారం యాసలపు సూర్యారావు భవనంలో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు టి.ఎల్.పద్మ మాట్లాడుతూ డిశంబర్ 31 నుండి జనవరి 4 వరకు విఖాఖపట్టణంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని అలాగే దేశంలో కార్మికులను ఐక్యంగా కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సిఐటియు అని ఆమె పేర్కొన్నారు. జనవరి 4వ తేదిన జరిగే మహాసభల బహిరంగ సభలో కార్మికవర్గం పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుమారి, దేవి, హరిష్, రత్నకుమారి, బేబికుమారి, ప్రవీణ, రమాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు వ్యాఖ్యలకు మంత్రి కందుల దుర్గేష్ ఘాటు కౌంటర్

**- 100 పడకల ఆస్పత్రి హడావిడి చేస్తే రాదు ..**
**పూర్తిస్థాయి పరిపాలన, ఆర్థిక, వైద్య సిబ్బంది నియామక అనుమతులు సాధిస్తే వస్తుందని స్పష్టం**
**- పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం లేకుండా బిల్డింగ్ నిర్మించి ప్రయోజనమేంటి..**
**మీరు అన్నట్లుగా వైద్య సిబ్బంది నియామకం ఎక్కడ జరిగిందో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించిన మంత్రి దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** నిడదవోలు 100 పడకల ఆస్పత్రి అప్ గ్రెడేషన్ అంశంపై మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు చేసిన విమర్శలకు మంత్రి కందుల దుర్గేష్ గట్టి సమాధానం ఇచ్చారు. ఆస్పత్రి అప్‌గ్రేడ్ అవ్వాలంటే కేవలం హడావిడి కాదు, పూర్తిస్థాయి ఆర్థిక, పరిపాలన, సిబ్బంది నియామక అనుమతులు తప్పనిసరని స్పష్టం చేశారు. 100 పడకల ఆస్పత్రికి 66 మంది వైద్య సిబ్బంది పోస్టులు అవసరమని, వారి జీతభత్యాలు, ఇతర అంశాలకు కలిపి దాదాపు ఏటా రూ.4.49 కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్ ... పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం లేకుండా బిల్డింగ్ నిర్మించి ప్రయోజనమేంటి అని ప్రశ్నించారు. శ్రీనివాసులు నాయుడు అన్నట్లుగా వైద్య సిబ్బంది నియామకం జరిగి ఉంటే సంబంధిత వివరాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవంగా 100 పడకల ఆస్పత్రికి తగ్గ వైద్య సిబ్బంది ఉండి ఉంటే ప్రజలు రాజమహేంద్రవరం, తణుకు, తాడేపల్లిగూడెం ఎందుకు వెళ్తారని, ఆ దుస్థితికి కారణం గత ప్రభుత్వం కాదా అని నిలదీశారు. ఇవేవీ తెలియకుండా ప్రభుత్వ ఆస్పత్రి, వైద్య సిబ్బంది, మౌలిక వసతులపై అవగాహన రాహిత్యంతో శ్రీనివాసులు నాయుడు మీడియా ముందుకొచ్చి అవాస్తవాలు చెబితే వాస్తవం అయిపోదని ఆగ్రహించారు. అన్ని అనుమతులతో కూటమి ప్రభుత్వ హయాంలోనే నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం చేసి చూపిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

2011లో నాడు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న బూరుగుపల్లి శేషారావు నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిని 10 పడకల నుండి 30 బెడ్ల ఆస్పత్రిగా మారేందుకు చొరవ తీసుకున్నారు. ఆ జీవో 2018లో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ లో విలీనం చేయడం జరిగింది. 122 హాస్పిటల్లను నాడు ఏపీ ప్రభుత్వం 30 పడకల ఆస్పత్రులుగా మార్చిన సందర్భంలో అందులో నిడదవోలు ఒకటిగా నిలిచింది. అదే సందర్భంలో 30 పడకల ఆస్పత్రికి అవసరమైన 8 మంది వైద్య సిబ్బందికి ఏపీవీవీపీ దరఖాస్తు చేసింది. అనంతరం 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీనివాసులు నాయుడు 2023 వరకు కూడా వైద్య సిబ్బంది ప్రక్రియ పూర్తి చేయలేకపోయారు. ఇది చేతగానితనం కాదా? వైద్య సిబ్బందినే తేలేకపోయిన వ్యక్తి 100 పడకల ఆస్పత్రిని తీసుకొస్తాడంటే ప్రజలు నమ్మరు. 2020 కరోనా సమయంలో నిడదవోలు ప్రభుత్వాసుపత్రిలో రుబీనా అనే డాక్టర్ ఒక్కరే నాలుగేళ్లు పనిచేశారు. ఆ తర్వాత 2021లో పోస్ట్ కోవిడ్ తర్వాత వందల సంఖ్యలో ప్రజలు చనిపోవడం చూసి ఏపీవీవీపీ కమిషనర్ వినోద్ కుమార్ స్టాఫ్ ప్యాటర్న్ ను స్టార్ట్ చేశారు. రెండేళ్ల కాలంలో 2023 నాటికి 8 మంది వైద్య సిబ్బందికిగానూ ఆరుగురిని నియమించారు. 30 పడకల ఆస్పత్రికే వైద్య సిబ్బందిని తేవడం చేతకాని శ్రీనివాసులు నాయుడు 100 పడకల ఆస్పత్రికి పర్మిషన్ ఎలా తెచ్చారో, ఏ విధానంలో వైద్యసిబ్బందిని శాంక్షన్ చేయించారో ప్రజలకు సమాధానం చెప్పాలి.. శ్రీనివాసులు నాయుడు తెచ్చింది కేవలం కన్ స్ట్రక్షన్ పర్మిషన్నే.. కన్ స్ట్రక్షన్ లో ఒక పునాది రాయే మీరు వేసింది. ఒక్క రాయి వేసిన మీరు కన్ స్ట్రక్షన్ మొత్తం పూర్తి చేయలేదని మాపై నిందలు వేస్తే అది రాజకీయం అనిపించుకోదు. నిజంగా మీరు 100 పడకల ఆస్పత్రి కట్టి ఉంటే నిడదవోలు నియోజకవర్గ ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఏంటి ? ఏపీవీవీపీలో హెచ్ ఆర్ పాలసీ పూర్తవకుండా 100 పడకల ఆస్పత్రికి గుర్తింపు రాదనే కనీస జ్ఞానం కూడా లేకపోతే ఎలా? అని ప్రశ్నించారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్‌లో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు విద్యా శాఖ, ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పెద్దాపురం సంయుక్తంగా మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సామర్లకోట మండలం యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హై స్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీదేవి అధ్యక్షతన బాల్య వివాహ ముక్త భారత్ మరియు పోక్సో చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సి డి పి వో

జి ఉష పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 8 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహ్ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తి కాకుండా మరియు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అన్నారు.బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అని తెలియజేసారు.బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ బాలలును స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098



కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం చర్యలు తీసుకుంటామని.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఉమెన్ హెల్ప్ లైన్ 181,పోలీస్ డయల్ 112 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుండి పిల్లలకు రక్షించడానికి భారత ప్రభుత్వం రూపొందించిన చట్టం అని తెలిపారు. ఈ చట్టం 18 సంవత్సరాలు లోపు పిల్లలందరిని లైంగిక వేధింపులు, లైంగిక దాడి మరియు లైంగిక దోపిడీ నుండి రక్షిస్తుందన్నారు. బాలలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడి, అశ్లీలత వంటి తీవ్రమైన నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. లైంగిక నేరాలను బట్టి ఈ చట్టం కింద కఠిన శిక్షలు ఉంటాయన్నారు. తీవ్ర మైన లైంగిక దాడి కేసులో దోషికి కనీసం 10 సంవత్సరాలు నుండి 20 సంవత్సరాలు తెలిపారు. ఈ కార్యక్రమములో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, ఐ సి డి యస్ సూపర్ వైజర్లు ఉమా దేవి, నళిని, స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో హెూరాహెూరీగా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్(పురుషుల) ఛాంపియన్ షిప్ పోటీలు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నిర్వహిస్తున్న విషయం విదితమే రెండవ రోజు పోటీలు వివిధ టీమ్‌ల మధ్య హెూరాహెూరీగా సాగాయని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పూల్ డి - ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ నిర్వహణలో జరుగుతున్నాయని ఈ సంవత్సరం పోటీలు నాకౌట్ - కమ్ - లీగ్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతున్నాయి. రెండవ రోజు ఉదయం 7-00 గంటలకు ప్రారంభమైన పోటీలు సాయంత్రం వరకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో ఉత్కంఠగా జరిగాయి. రెండవ రోజు పోటీలలో భాగంగా జెప్పియార్ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కె ఎల్ ఈ యూనివర్సిటీ, కేరళ వెటర్నరీ యూనివర్సిటీ, జె ఎన్ టి యు అనంతపురం యూనివర్సిటీ, విట్ వెల్లూరు తమిళనాడు తదితర జట్లు తలపడగా, రెండవ రౌండ్ విజేతలుగా జెప్పియార్ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కన్నూర్ యూనివర్సిటీ, జె ఎన్ టి యు ఎ అనంతపూర్, జె ఎన్ టి యు హైదరాబాద్, వెల్ టెక్ చెన్నై, కర్పగం కోయంబత్తూరు జట్లు నిలిచాయని ఆదిత్య యూనివర్సిటీ వ్యాయామ ఉపాధ్యాయ విభాగాధిపతి డా. ఎన్ రవి తెలిపారు.

## స్వయం సహాయక సంఘాల స్థితిగతులపై పరిశీలన



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలో స్వయం సహాయక సంఘాల స్థితిగతులపై డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు బృందాలతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామాలలో స్వయం సహాయక సంఘాల పుస్తక నిర్వహణ మరియు స్త్రీ నిధి, ఉన్నతి అప్పుల రికవరీ మరియు అప్పులు చెల్లింపు విధానంపై అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మురారి, మల్లేపల్లి, తాళ్లూరు, నీలాద్రి రావు పేట, ఉప్పలపాడు గ్రామాల స్వయం సహాయక సంఘాల యొక్క స్థితిగతులు తెలుసుకున్నట్లు తెలిపారు ఈయన వెంట అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిలాని, ఇతర డిపిఎం మరియు స్థానిక ఏపీవో సన్యాసిరావు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## తాళ్లూరు నుండి యల్లమిల్లి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** తాళ్లూరు నుండి యల్లమిల్లి బిటి సింగల్ రోడ్డు నిర్మాణ పనులకు తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కూటమి నాయకులు గురువారం శంకుస్థాపన చేశారు. 1కోటి 50 లక్షల రూపాయల యండిఆర్ నిధులతో నాలుగున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పుష్కర, పోలవరం చైర్మన్ అడబాల భాస్కరరావు, పైణ్ణి వెంకటేశ్వరరావు, పాలచర్ల సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, కంటిపూడి సత్యనారాయణ,అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, ఎర్రంశెట్టి బాబ్జి, చింతపల్లి వీరభద్రరావు, పెనుమర్తి భాస్కరరావు, పెద్దాపురం ఆర్అండ్ బి డిఈ రాఘవరావు, జగ్గంపేట ఆర్అండ్ బి జెఈ సాయికిరణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాపు నేతల పోరాటం... రంగా ఆశయసాధనే లక్ష్యం







**- చలో వైజాగ్ సభను విజయవంతం చేయాలని పిలుపు**

**- కాకినాడ రూరల్‌లో రంగా విగ్రహ ఏర్పాటుకు కదలిక**

**- ముఖ్య డిమాండ్స్ కృష్ణా జిల్లాకు రంగారావు పేరు పెట్టాలి..**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** దివంగత కాపు నాయకుడు వంగవీటి మోహన రంగా ఆశయ సాధననే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని ఉమ్మడి జిల్లాల రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు సలాది శ్రీనివాస్ బాబు స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నానాజీని కలిసి త్వరలోనే కాకినాడ రూరల్‌లో రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. స్థానిక గైగోలుపాడు విడిదిల్లు ఫంక్షన్ హాల్‌లో సలాది శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో గురువారం 'రంగానాడు' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జ్ బండారు నారాయణ మూర్తి (బి.ఎన్. మూర్తి) మాట్లాడుతూ, ఈ నెల డిసెంబర్ 26న విశాఖపట్నంలో జరగనున్న "ఛలో వైజాగ్" సభను రంగా అభిమానులు, కాపు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**రంగానాడు' పోస్టర్ ఆవిష్కరణ..** అనంతరం కాపు నాయకులు రెడ్ల రాఘవరావు మరియు గరగ పెదబాబులు కలిసి 'రంగానాడు' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సభకు వంగవీటి కుమార్తె వంగవీటి ఆశ కిరణ్, రంగా రాయల్స్ గాదె బాలాజీ, వంగవీటి శంతన్, నెం.1 న్యూస్ ఛానల్ అధినేత మంచాల సుధాకర్ నాయుడు వంటి ప్రముఖులు పార్టీలకు అతీతంగా ఒకే వేదికపైకి వస్తున్నారని తెలిపారు."మా అందరి సిద్ధాంతం ఒక్కటే..కృష్ణా జిల్లాకు వంగవీటి రంగా రావు జిల్లాగా ఈ కూటమి ప్రభుత్వం నామకరణం చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు" అని నాయకులు ఉద్ఘాటించారు.

ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు మరియు నాయకులు మెహర్ గంగాధర్, చూగాని మనోజ్, కొండపల్లి పుత్రరావు,అడబాల సత్య నారాయణ, పాండ్రంకి రాజు,పవన్‌బార్ బాబురావు, పన్నీర్ వెంకటేశ్వర రావు, హిట్లర్, పబ్బినీడి అజయ్, బిందాన సురేష్, గరగ శ్రీనివాస్ రావు, పులి సతీష్, సురవరెడ్డి శ్రీను, చింతలపూడి ప్రసాద్ సర్కిల్, ప్రగడ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష సి.ఆర్.ఎం.టి సమస్యలపై 15న ధర్నా

**- వేతనాల పెంచాలని, మినిమం టైమ్ స్కెల్ అమలు చేయాలని డిమాండ్**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష లో పనిచేసే క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ వేతనాలు పెంచాలని, దూర ప్రాంతాల బదిలీలు ఆపాలని, హెచ్.ఆర్ పాలసీ, మినిమం టైమ్ స్కెల్ అమలు చేయాలని కోరుతూ కాకినాడ కలెక్టరేట్ వద్ద 15వ తేదీ ధర్నా చేపడుతున్నామని తెలియజేస్తూ డీఈవో పిల్లి రమేష్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ మొబైల్ టీచర్స్ యునైటెడ్ ఫోరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలిపే రాంజీ ప్రసాద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి సిఆర్ఎంటిల వేతనాలు ప్రభుత్వం పెంచలేదని, ధరలు చూస్తే విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మినిమం టైం స్కేల్, హెచ్ ఆర్ పాలసీ ఇతర రాష్ట్రాలతో అమలు జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు



చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రిసోర్స్ పర్సన్స్ వర్కింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తరాల మీరా సాహెబ్, కోశాధికారి ఎం.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ బ్యారేజీకి తూట్లు

**- గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరణ**

**- వృథాగా పోతున్న సాగునీరు**

**- రబీ పంటకు సాగునీటి ఇబ్బందులు**

**- సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆందోళన**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** బొబ్బర్లంక కాటన్ బ్యారేజీ మధ్య డెల్టా కాలువ పరిధిలో గల లాంచీలు వెళ్లే మార్గంలో ఉన్న బ్యారేజీ గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరణతో కాటన్ బ్యారేజీకి ముప్పు పొంచి ఉందని సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో బొబ్బర్లంక గ్రామంలో మత్స్య శాఖ అధికారులు రొయ్య సీడు సేకరించి విక్రయించేవారు. దశాబ్దంకాలం నుంచి మత్స్య శాఖ అధికారులు రొయ్య సీడ్ సేకరించకపోవడం తో కొంతమంది అనధికారంగా బ్యారేజ్ గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరించి బహిరంగంగానే మార్కెట్లో అమ్ముకుంటున్నా వారిని అడ్డుకొనే నాథుడే కరువయ్యాడు అని ఆరోపించారు. దీంతో కొందరు బ్యారేజీ పొడవునా గేట్లకు రంధ్రాలు పెట్టి రొయ్య సీడు సేకరించి బయట మార్కెట్లో అమ్ముకుని లక్షలు ఆర్జిస్తున్నారు అని ఆరోపించారు. ఈ అక్రమాలను నియంత్రించవల సిన గోదావరి హెడ్ వర్క్ మత్స్య శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు తావిస్తుందన్నారు. బ్యారేజీ గేట్లకి రంధ్రాలు పెట్టి రొయ్య సీడ్ సేకరించడం వలన గోదావరిలో నీరు వృధాగా పోయి నీటిమట్టం తగ్గి ఉభయగోదావరి జిల్లాలోని పంట పొలాలకు రబీ సాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సీలేరు నది నుంచి గోదావరి నదికి నీరు మళ్లించి రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి హెడ్ వర్క్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాటన్ బ్యారేజీ వద్ద ధవళేశ్వరం నుంచి బొబ్బర్లంక, మద్దురులంక, విజ్జేశ్వరం వరకు బ్యారేజీ పొడవునా గేట్లకు రంధ్రాలు పెట్టడంతో షట్టర్లు పాడైపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కాటన్ బ్యారేజీకి మూడంచెల భద్రత ఏర్పాటు చేసి పరిరక్షించేవారు, కానీ ఇప్పుడు గోదావరి హెడ్ వర్క్ పరిధిలోగల ఉద్యోగాలకు రిక్రూట్మెంట్ లేకపోవడంతో బ్యారేజీకి భద్రత కరువుతోందని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇతర అధికారులు కూతవేటు దూరంలోనే ఉన్నా బ్యారేజీ భద్రత ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల రైతాంగానికి రెండు పంటలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడానికి బ్యారేజీ ఏగువన నీటిని నిల్వ చేసేందుకు వీలుగా ఇసుక డీ సిల్టింగ్ చేపట్టాలని, బ్యారేజీ వద్ద డెడ్ స్టోరేజ్ లెవెల్ పై కూడా కొంత మంది అధికారులకు అవగాహన లేదని, రబీలో డెల్టా కెనాల్‌కు 2200 క్యూసెక్కులు నీరు అవసరం అవుతుందని, ఆ విధంగా నీటి విడుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# జమున నగర్ పాఠశాల తనిఖీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండల విద్యాశాఖ అధికారి వై శివరామ కృష్ణయ్య జమున నగర్‌లో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయంతో మాట్లాడుతూ పాఠశాలలో అమలవుతున్న గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం అమలు తీరును అడిగి తెలుసు కోవడం జరిగింది. అంతేకాకుండా ఈ ప్రోగ్రాం 100% విజయవంతం అయ్యేలా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుల్ని ఆదేశించడం జరిగింది. ఈ ప్రోగ్రాం 75 రోజులపాటు జరుగుతుందని దీని ముఖ్య ఉద్దేశం ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతుల వరకు చదువుతున్న పిల్లల కోసం రూపొందించడం జరిగిందని , ఇది మూడు అంశాలైన తెలుగు, ఇంగ్లీష్, లెక్కలతో ముడిపడి ఉందని ప్రాథమిక పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి చదవడం , రాయడం మరియు గణితములో చతుర్విధ పరిక్రియలైన కూడిక , తీసివేత, గుణకారం , భాగహారం అందరికీ వచ్చేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఇది ప్రతిరోజు ప్రతి పాఠశాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ప్రారంభమై మూడున్నర వరకు ఉంటుందని చెప్పడం జరిగింది. అలాగే మండలంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కూడా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందని అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలుపై కొన్ని సూచనలను కూడా చెప్పడం జరిగింద పరీక్ష పే కార్యక్రమంలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లందరూ కూడా రిజిస్టర్ చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వై శివరామకృష్ణయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఘనంగా హాక్ స్ప్రింట్ - 2కె 25 హ్యాకథాన్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ ఘనంగాహాక్ స్ప్రింట్ - 2కె 25 హ్యాకథాన్‌ను గూగుల్ క్లౌడ్ సహకారంతో నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ హ్యాకథాన్‌ను గీక్స్ ఫర్ గీక్స్ టీమ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం ప్రతిభావంతమైన కోడర్స్, డిజైనర్లు, సమస్యల పరిష్కార కులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, కలిసి పనిచేసే, నిజ జీవిత సమస్యలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభావవంతమైన పరిష్కారాలు రూపొందించేందుకు అద్భుతమైన వేదికగా నిలుస్తోంది అని వక్తలు అభిప్రాయపడ్డారు. అలాగే, ఈ కార్యక్రమంలో మొత్తం 148 జట్లు మరియు 621 మంది పాల్గొంటున్నట్లు డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హెనోటిక్ గ్రూప్, వ్యవస్థాపకుడు & సి.ఈ.ఓ , బి. మల్లేష్, గౌరవ అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత స్థాయి పెంచారు. గీక్స్ ఫర్ గీక్స్ మెంటర్లు అయిన హర్షవర్ధన్ సింగ్ మరియు దేవాశిష్ ఖారే పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, ఈ ఈవెంట్‌ను విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య యూనివర్సిటీ నుండి ప్రో-చాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్-చాన్సలర్ (అకడమిక్స్) డా. ఎస్. రమా శ్రీ, ప్రో వైస్-చాన్సలర్ (ఇంజనీరింగ్ & సైన్సెస్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, డీన్స్, అసోసియేట్ డీన్స్ మరియు హెచ్ఓడీలు హాజరయ్యారు. ఈ హ్యాకథాన్‌కు ఐటి విభాగాధిపతి డా. ఎం. రాజబాబు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.